శ్మశానవాటికలో అభివృద్ధి పనులు ప్రారంభం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్

చంపాపేట, జనవరి 2(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్ నందనవనంలోని శ్మశానవాటికలో అభివృద్ధి పనుల్లో భాగంగా బోర్ డ్రిల్లింగ్ పనులను కార్పొరేటర్ సుజాతనాయక్ మంగళవారం ప్రారంభించారు. శ్మశానవాటిక అభివృద్ధి కోసం జీహెచ్ఎంసీ నిధులు మంజూరైనట్లు తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాలతో పనులు ఆలస్యంగా ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్మశానవాటిక అధ్యక్షుడు దయ్యాల వెంకటేష్, నాయకులు, కాలనీ ప్రతినిధులు చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రనాయక్, మమత మల్లేష్‌గౌడ్, కృష్ణ, నర్సింహ, సతీష్‌గౌడ్, రేణుకగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి: కార్పొరేటర్



డీఈకి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి

సైదాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సైదాబాద్ డివిజన్‌లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆస్మాన్‌ఘడ్ డీఈ హన్మంతరెడ్డికి మంగళవారం కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవిందర్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. అవసరమున్న చోట బంచ్ కేబుల్స్ వేయాలని, తుప్పు పట్టిన ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు తొలగించాలని, వీధి సమస్యలు, జయనగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిలీప్, సుభాష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

● క్యాలెండర్ల ఆవిష్కరణ



వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం-2024 క్యాలెండర్‌ను రాష్ట్ర మాజీ హోం మంత్రి మహమూద్‌అలీ మంగళవారం ఆజంపురలోని మలక్‌పేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితనాయక్, డైరెక్టర్లు చిన్నయ్య నరేష్, యాదగిరి, రాముయాదవ్, సల్మాన్, ఐజాజ్, మలక్‌పేట బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మహ్మద్ ఆజంఅలీతో కలిసి ఆయన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

- చాదర్‌ఘాట్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)



● బడంగ్‌పేట్‌లోని శ్రీవైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం-2024 క్యాలెండర్‌ను మంగళవారం కాశీబుగ్గ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో చించాపట్నం గోమటం జగన్మోహనాచార్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవైష్ణవ సేవా సంఘం బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు చక్రవర్తుల జగన్‌మోహనాచార్యులు, కార్యదర్శి చించాపట్నం గోమటం తిరుమలాచార్య, కోశాధికారి వేదాంతం రామ్మోహనాచార్యులు, తులసి శ్రీనివాసాచార్యులు, చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, చక్రవర్తుల లక్ష్మి పాల్గొన్నారు.

- సరూర్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)



● కుమ్మర శాలివాహన సంఘం ఎల్బీనగర్ జోన్ ఆధ్వర్యంలో రూపొందించిన-2024 క్యాలెండర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీలోని సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు తీగుళ్ల యాదగిరి, అధ్యక్షుడు తీగుళ్ల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సిరసవాడ అంజయ్య, కోశాధికారి ఎస్.శ్రీనివాస్, సలహాదారులు ఐ.వీరయ్య, ఏ.నారాయణ, మల్లేష్, సూర్యనారాయణ, చంద్రశేఖర్, శివప్రసాద్, స్వామి, సీహెచ్ శ్రీనివాస్, నర్సింహ, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

- ఎల్బీనగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)

ప్రాంతీయ రవాణా అధికారితో..



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంఘం ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం జిల్లా ప్రాంతీయ రవాణా అధికారి ప్రవీణ్‌రావును కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు పలువురు ఉన్నారు

- హయత్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)

● శబరి యాత్రకు అయ్యప్ప స్వాములు



అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామానికి చెందిన 22 మంది అయ్యప్ప స్వాములు మంగళవారం శబరి యాత్రకు తరలివెళ్లారు. ఇరుముడి కార్యక్రమానికి గురుస్వామి, జడ్పీటీసీ బింగి దేవదాసుగౌడ్ హాజరయ్యారు.

- అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)

బాప్టిస్ట్ చర్చిలో ఫీస్ట్



దిల్‌సుఖ్‌నగర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో మంగళవారం క్రిస్మస్ సందర్భంగా ఫీస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చర్చి పాస్టర్ రెవరెండ్ బోడ సాల్మాన్, కమిటీ కోశాధికారి ఇజ్రాయిల్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

- చాదర్‌ఘాట్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి)



ఎల్బీనగర్‌లో పెట్రోల్, డీజిల్ కోసం బారులు...



కొత్తపేట చౌరస్తాలోని భారత్ పెట్రోల్ బంకులో పెట్రోల్ కోసం క్యూకట్టిన వాహనదారులు



అల్కాపురి యాదవనగర్ వద్ద హెచ్‌పీ పెట్రోల్ బంకులో వాహనదారుల రద్దీ



ఎల్బీనగర్‌లోని భారత్ పెట్రోల్ బంకు వద్ద బారులు తీరిన వాహనదారులు

పెట్రోల్ బంకుల వద్ద క్యూ

పలు బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు ● వెనుదిరిగిన వాహనదారులు



సరూర్‌నగర్‌లోని హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద దర్శనమిచ్చిన నో స్టాక్ బోర్డు

ఆయిల్ ట్యాంకర్ల యజమానులు, ట్రాక్కులు, లారీలు, ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు సమ్మెకు దిగారని, మూడు రోజుల పాటు పెట్రోల్ బంకులు బందుంటాయనే ప్రచారం జరిగింది. దీంతో దిల్‌సుఖ్ నగర్, ఎల్బీనగర్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం నుంచే భారీ సంఖ్యలో ద్విచక్రవాహనదారులు, కార్లు, ఆటోల యజమానులు పెట్రోల్, డీజిల్ కోసం బంకుల వద్ద క్యూ కట్టారు. సమ్మె ఎన్ని రోజులు ఉంటుందోననే అనుమానంతో చాలామంది వాహనదారులు ట్యాంకులు ఫుల్ చేయించుకున్నారు. కొందరు డబ్బాలలో నింపుకుని పోయారు. దీంతో పెట్రోల్, డీజిల్ ఖాళీ అవడంతో కొన్ని బంకుల వద్ద మధ్యాహ్నం నుంచే నోస్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో వాహనదారులు నిరాశతో వెనుదిరగగా, మరికొన్ని బంకుల వద్ద పెట్రోల్ కోసం స్వల్ప గొడవలు కూడా జరిగాయి.

- దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ జోన్ బృందం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి)



ఎల్బీనగర్‌లోని భారత్ పెట్రోల్ బంకులో వాహనదారులు



ఆటోనగర్‌లోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద..



ముసారాంబాగ్‌లోని భారత్ పెట్రోల్ బంకు గేటుకు ఏర్పాటు చేసిన నో స్టాక్ బోర్డు



చంపాపేట సాగర్‌రోడ్‌లోని ఓ బంక్ వద్ద పెట్రోల్ కోసం బారులు తీరిన వాహనదారులు



వనస్థలిపురం భారత్ పెట్రోల్ బంక్ వద్ద బారులు తీరిన వాహనదారులు

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటిస్తాం



మీర్‌పేట్‌లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎస్‌వో రాజేశ్వర్‌రెడ్డి, కమిషనర్ వాణీరెడ్డి



బడంగ్‌పేట్‌లో మాట్లాడుతున్న మేయర్ పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన అభయహస్తం పథకాల దరఖాస్తుల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటించనున్నట్టు ప్రజాపాలన ప్రత్యేకాధికారి, రంగారెడ్డి జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మీర్‌పేట్‌లోని పలు డివిజన్లలో నిర్వహించిన ప్రజా పాలన సదస్సులను ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఎ.వాణీరెడ్డితో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. మీర్‌పేట్ మేనేజర్ ఎస్.వెంకట్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో..

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్, బాలాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సదస్సుల్లో మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ బి.సుమన్‌రావు పాల్గొని ప్రజలకు దరఖాస్తు ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు బాలూనాయక్, మహేశ్వరీజైహింద్‌కుమార్, మనోహర్, సుదర్శన్‌రెడ్డి, వైద్యాధికారి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతల ఊరేగింపు



పల్లకీ సేవ నిర్వహిస్తున్న బీజేపీ నేత వీరేందర్ బాబు యాదవ్, తదితరులు



సాయిరాంనగర్‌కాలనీలో శ్రీరామ అక్షింతలకు స్వాగతం పలుకుతున్న హనుమాన్ ఆలయ చైర్మన్ రఘుమారెడ్డి, కాలనీ ప్రతినిధులు

సైదాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమిలో పూజించిన స్వామి వారి అక్షింతల కలశ శోభయాత్రను ఐఎస్‌సదన్ డివిజన్ పురవీధులలో మంగళవారం ఊరేగించారు. శ్రీరామనామ జపంతో పల్లకీ సేవా నిర్వహిస్తూ యాత్ర కొనసాగించారు. అనంతరం వినయ్‌నగర్‌లోని శ్రీ వినాయక ఆలయానికి తీసుకువచ్చి కలశానికి పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వీరేందర్ బాబు, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

హయత్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ, దుర్గా అంజనాద్రినగర్ కాలనీ, లక్ష్మీనగర్, బృందావన్‌నగర్ కాలనీలో అయోధ్య రామచంద్ర స్వామి అక్షింతలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సామ భీంరెడ్డి, సామ అల్వాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు

శ్రీరామ అక్షింతలకు పూజలు

చంపాపేట, జనవరి 2(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ సాయిరాంనగర్‌కాలనీలో మంగళవారం అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ అక్షింతలకు కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, కాలనీ ప్రతినిధులు భక్తి శ్రద్ధలతో స్వాగతం పలికారు. పూజిత అక్షింతలకు భజనలు, కీర్తలనలు ఆలపిస్తూ గడప గడపకు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుఖ్‌జీవన్‌రెడ్డి, ముకుంద్‌రెడ్డి, చంద్రపాల్‌రెడ్డి, రఘునందన్‌రావు, శేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సర్వేష్, విజయలక్ష్మి, షాలిని, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా టూ హైదరాబాద్ గంజాయి తరలింపు

● 31.34కిలోల గంజాయి పట్టివేత

● నలుగురి అరెస్ట్



కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు వివరాలు వెల్లడిస్తున్న సౌత్‌ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ మనోహర్

చంపాపేట, జనవరి 2(ఆంధ్రజ్యోతి): ఒడిశా రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న గంజాయిని టాస్క్‌ఫోర్స్, కంచన్‌బాగ్ పోలీసులు పట్టుకున్నారు. కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ జి.శేఖర్‌రెడ్డితో కలిసి సౌత్‌ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జి.మనోహర్ కేసు వివరాలను వెల్లడించారు. సోమవారం అర్ధరాత్రి 12:10గంటల ప్రాంతంలో కంచన్‌బాగ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా ఫిసల్‌బండ ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్నారు. కారు (నెంబర్ టీఎస్08 జీఎన్ 6166)ను ఆపి తనిఖీ చేయగా అందులో రూ.3.10లక్షల విలువైన 31.34కిలోల (15ప్యాకెట్లు) గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అందులో ప్రయాణిస్తున్న మైలార్‌దేవ్‌పల్లికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి షేక్ అబ్దుల్ ఫైసల్(36), ఆసీఫ్‌నగర్‌కు చెందిన కారు డ్రైవర్ ఎండీ సమీయొద్దీన్(32), శాస్త్రీపురానికి చెందిన ఎలక్ట్రీషన్ మహ్మద్ హమీర్(28), క్యాటరింగ్ ఈవెంట్ మేనేజర్‌గా పని చేస్తున్న హుస్నా ఫాతిమా అలియాస్ సాజిదా తబుసం(28)ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఒడిశాకు చెందిన రితీష్‌కు రూ. 56వేలకు గంజాయిని కొనుగోలు చేసినట్లు విచారణలో వారు తెలిపారు. ఒడిశా నుంచి అరుకు మీదుగా హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. డీసీపీ బి.రోహిత్‌రాజు పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ శ్రీబాల, అడిషనల్ డీసీపీ ఏవీఆర్ నర్సింహారావు, ఏసీపీ మనోజ్‌కుమార్ ఆదేశాల మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు, బుధవారం నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు, 5వ నిందితుడు రితీష్ పరారీలో ఉన్నట్లు, అతని కోసం ఒడిశాకు వెళ్లనున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి 4సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకుని, గంజాయిని సీజ్ చేసినట్లు అడిషనల్ డీసీపీ జి.మనోహర్ తెలిపారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు, కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ జి.శేఖర్‌రెడ్డి, ఎస్ఐలు లింగరాజు, పద్మయ్య, హిమారెడ్డి, అనంతచారి, సాయిరాం, రాఘవేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా ఆరుట్ల సురేష్

ఎల్బీనగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ టెలికాం జిల్లా టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ఆరుట్ల సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బీఎస్ఎన్ఎల్ జీఎం(నెట్‌వర్క్) ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం 2024 జూలై 13వరకు అమలులో ఉంటుందన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయవాది ఉమారాణికి సావిత్రిబాయి పూలే అవార్డు



సైదాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): సావిత్రిబాయి పూలే అవార్డుకు సైదాబాద్‌కు చెందిన హైకోర్టు న్యాయవాది గోగికార్ ఉమారాణి ఎంపికయ్యారు. ప్రముఖ సంఘ సంస్కర్త తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం రవీంద్రభారతిలో జరిగే వేడుకలలో అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఉత్సవాల కమిటీ చైర్మన్ మణి మంజరి పేర్కొన్నారు. 27 సంవత్సరాలుగా పేద, బడుగు, బలహీనవర్గాల మహిళలకు న్యాయసేవలను ఉచితంగా అందిస్తున్న ఉమారాణికి ఈ అవార్డు అందజేస్తున్నట్లు ప్రకటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ హాజరై అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.



మాతృ దేవోభవ అనాథాశ్రమంలో అన్నదానం కార్యక్రమంలో బాలకృష్ణాగౌడ్, తిరుపతిరెడ్డి, తదితరులు

అనాథాశ్రమంలో అన్నదానం

సరూర్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, మేయర్ పారిజాతారెడ్డి భర్త చిగిరింత నర్సింహారెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని మంగళవారం అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఆయన పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లడంతో ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మీర్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకుడు సరికొండ బాలకృష్ణాగౌడ్ అలియాస్ బాలూగౌడ్ ఆధ్వర్యంలో నాదర్‌గుల్‌లోని మాతృ దేవోభవ అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. బాలాపూర్‌లోని బండ్లగూడ ఖల్సా రైతు సొసైటీ వైస్ చైర్మన్ కొలన్ తిరుపతిరెడ్డి, సీపీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దయారెడ్డి హాజరై కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, చిగిరింత అభిమానులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ పరిసరాలలో హిజ్రాల ఆగడాలు

● మందలించిన కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి



హిజ్రాలను మందలిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

ఎల్బీనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కర్మన్‌ఘాట్ పరిసరాలలో హిజ్రాలు యువతను తప్పుదారిపట్టించడమే కాకుండా బాటసారులను దోచుకుంటున్నారన్న ఫిర్యాదులపై జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. సోమవారం రాత్రి బైరామల్‌గూడలో రోడ్డు పక్కన నిలబడి వెకిలి చేష్టలతో యువతను ఆకర్షిస్తున్న హిజ్రాలను ఆయన మందలించారు. ఇకపై ఇలాంటి పనులు చేస్తే ఊరుకునేది లేదని వారిని హెచ్చరించారు. హిజ్రాల నేతకు ఫోన్ చేసి పద్ధతి మార్చుకోవాలని హితవుపలికారు. ఈ విషయంపై డీజీపీకి కూడా ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు.



వేముల నారాయణను అభినందిస్తున్న విద్యావేత్తలు

ప్రతి జిల్లా సాహిత్యంపై పరిశోధనలు జరగాలి

ఎల్బీనగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రతి జిల్లా సాహిత్యంపై పరిశోధనలు జరగాలని వక్తలు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా సాహిత్యం సమగ్ర అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసిన వేముల నారాయణ పీహెచ్‌డీ పట్టా పొందారు. ఈ సందర్భంగా చిత్రా లేఅవుట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. డాక్టర్ శ్రీరంగాచార్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య ఎస్వీ రామారావు, పూర్వ తెలుగు శాఖాధిపతి ఆచార్య వెల్దండ నిత్యానందరావు, డాక్టర్ లయన్ ఎస్.రామారావు, కొరుప్రోలు హరనాథ్, డాక్టర్ వెల్దండ సత్యనారాయణ, డాక్టర్ రాములుగౌడ్, కపిలవాయి అశోక్‌బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎస్.రామచంద్రారావు, రిటైర్డ్ ఎంఈఓ గోపాల్‌రావు, అర్జున్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వేముల గాయత్రి, నర్సింహ, ఎస్వీ రఘువీర్‌ప్రతాప్ పాల్గొన్నారు.